సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 17, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# కన్నుల పండుగగా పవళింపు సేవ

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పవళింపు సేవ కన్నుల పండుగగా జరిగింది. దేవాలయంలో మహిళా భక్తులచే నిర్మించబడిన అద్దాల మండపంలో పవళింపుసేవ జరిగింది. సీతారామచంద్రస్వామివారిని ఊయలపై వేంచేసి షోడష ఉపచార పూజలను అర్చకులు నిర్వహించారు.సప్తస్వర శ్రీనివాస భజన మండలి కళాకారులు దామోదరచార్యులు,కంబాల శ్రీనివాస్, వెంకటరామయ్య పాడిన సంప్రదాయ కీర్తనలు శ్రోతలను మంత్రముగ్ధులను చేశాయి.అద్దాల మండపాన్ని పూలతో, పట్టు వస్త్రాలతో అలంక రించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,అర్చకులు మురళీకృష్ణ మాచార్యులు, భాస్కరాచార్యులు,నరసింహా చార్యులు, ఈశ్వర చారి,కోట సూర్యప్రకాష్‌రావు, గుండా రమేష్, అశోక్,మహిళలు అచ్చమ్మ, భారతమ్మ, వంకాయల పద్మ,వెన్న పద్మ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత సత్ప్రవర్తన ఏర్పడుతుంది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మికత భావనతో సత్ప్రవర్తన ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పదో వార్డులో గల శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో జరిగిన యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆలయ నిర్వాహకులు కాలనీ ప్రజలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి ఒంగోలు లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రాంరెడ్డి, కనగల్ మాది జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ భాజీవ సంపత్ రెడ్డి, పదవ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రదీప్ నాయక్ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య వివిధ వార్డులకు చెందిన మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### భారత ఆహార సంస్థలో

# ఫిబ్రవరి 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలు




**నల్గొండ జిల్లా బ్యూరో**

భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ ఆదేశాల మేరకు, సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 28 వరకు స్వచ్ఛత పక్షోత్స వాలు నిర్వహించబడతాయని సంస్థ నల్గొం డ జిల్లా డివిజనల్ మేనేజర్ సువీన్ కుమా ర్ అన్నారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా, సంస్థ పరిధిలోని డిపోలు, ఇతర కార్యాల యాల్లో ప్రత్యేక శు భ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన ఒక ప్రకట నలో పేర్కొన్నారు. అదే విధంగా, స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని పెంపొందించేలా ఉద్యోగుల తో స్వచ్ఛత ప్రతిజ్ఞ, సామూహిక శుభ్రత కార్యక్రమాలు, సఫాయి కార్మికులను సత్కరించడం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం వంటి వివిధ రకాల కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా, ఉద్యోగులు ఆయా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

### ఉపాధ్యాయ అధ్యాపకుల

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కోదాడలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ప్రచారం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా జాక్టో సంఘ నాయకులతో కలిసి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు కోరుకుంటున్న సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు, మెరుగైన పిఆర్‌సి ఇప్పించడంతోపాటు మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భర్తీ చేయిస్తానన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఆరేళ్లుగా ఉపాధ్యాయ, ఉద్యోగులతో ఉంటూ వారికి మద్దతుగా నిలిచాను అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు, ఆర్సి రెడ్డి, వెంకటేశ్వర్లు, చందులాల్, భాస్కర్, రూప్లా, ఆదినారాయణ, అంకిరెడ్డి, కాశీం, చంద్రశేఖర్, నరసింహారావు, రామాంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిదే విజయం

## ఎంపీ, బిజెపి సీనియర్ నేత ఈటెల రాజేందర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిదే విజయమని మల్కాజ్గిరి ఎంపీ బిజెపి సీనియర్ నేత ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగునున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ తరఫున పోటీ చేయ డానికి కూడా భయపడు తున్నారని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరు పోటీ చేసినా గెలిచే పరిస్థితి లేదని అన్నారు. అందుకే ఎక్కువమంది ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని అన్నారు. బిజెపి నుంచి మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తమ అభ్యర్థులను రంగంలోకి దించామని అన్నారు. జీవో 317 ద్వారా ఉపాధ్యాయులకు అనేక రకాల సమస్యలు ఏర్పడు తున్నాయని విమర్శించారు. వాటిని పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికీ నేటికీ పరిష్కరించలేదని అన్నారు. పెండింగ్లో అనేక డిఏలు ఉన్న ఒక్క డీఎ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని చేతుల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది ఏమీ లేదని అన్నారు. కులగనన సక్రమంగా జరగడంలేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కులగనణ చేసి కేంద్రానికి నివేదిక సమర్పిస్తే దానిని కేంద్రం ఆమోదిస్తుందని అన్నారు. కానీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా కులగనణ చేయడం లేదని విమర్శించారు. కేవలం ప్రచారం కోసమే డ్రామా కంపెనీ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. భువనగిరి రాయగిరి వరకు ఎంఎంటిఎస్ రైలు పొడిగించేందుకు కృషి చేస్తున్నామని అందుకు కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా పేద ప్రజలకు మంచి నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ ఎయిమ్స్ ద్వారా ఇక్కడ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రధానిని బీసీ కాదు అని విమర్శిం చడం సీఎంకు తగదని అన్నారు. ప్రధాని మోడీ కృషి వల్ల ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్‌గా ఉందని అన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను అత్యాధునికంగా ఆధునికరించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో జీతాలు ఇవ్వాలని కేంద్రం ఇచ్చే నిధుల ద్వారానే ఇస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఘనవిజయం తథ్యమని అన్నారు. బిజెపి మూడు ఎమ్మెల్సీ ఎన్నికలను గెలిచి చూపిస్తుందని అన్నారు. ఒక బీజేపీ మాత్రమే నిజాయితీగా ఉందని కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, ఎమ్మెల్సీ ప్రబారి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షురాలు మహేశ్వరి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లా లక్ష్మీకాంత్‌ను అభినందించిన ఆర్యవైశ్య ప్రముఖులు




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ఇటీవల నియమితులైన చల్లా లక్ష్మీకాంత్‌ను జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య కమ్యూనిటిలో అనేక సంఘాలు ఉన్నాయని ఎవరు ఏ సంఘంలో పనిచేసిన ఆర్యవైశ్య మహాసభకు సహకరించాలన్నారు. ఆర్యవైశ్యులలో ఏ సమస్యలున్నా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులందరి ఆశీర్వాదం, అంగీకారంతోనే పదవి చేపట్టినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు అందరి సహాయ సహకారాలు, సూచనలతో ముందుకు సాగుతూ ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి, పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మి నారాయణ, బండారు రాజా, వెంపటి సురేష్, గట్టు శ్రీనివాస్, ఈగ దయాకర్, కక్కిరేణి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్, తప్సిగాంధీ, మొరిశెట్టి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ, స్వామి బుచ్చయ్య, ముప్పారపు నాగేశ్వరరావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, కర్నాటి రవికుమార్, శ్రీకాకుళపు చలపతిరావు, బెలిదె శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, యామా ప్రభాకర్, చల్లా లక్ష్మీప్రసాద్, పబ్బా ప్రకాష్, బోనగిరి భాస్కర్, పైడిమర్రి కేశవులు, చల్లా లక్ష్మయ్య, కర్నాటి వంశీ, వంగవీటి రమేష్, ఉప్పల రమేష్, గుండా వెంకన్న, మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.

# గోడకొండ్ల మాజీ సర్పంచ్ కుమారుడి వివాహానికి హాజరైన ప్రముఖులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ - గోవర్ధన్ కుమారుడు వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం హైద్రాబాద్‌లోని శంషాబాద్ మేఫైర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గోవర్ధన్ బంధువులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంగిరేకుల విజయ గోవర్ధన్ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నూతన వధువులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల లలిత కృష్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు, మాస భాస్కర్, నర్సిరెడ్డి, శివ, కృష్ణ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి : నైనా జైస్వాల్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ పాల్గొని విద్యార్థులలో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించారు. త్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు జాతీయ పథకాన్ని ఎగురవేశారు. త్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్ ఉజ్జిని మంజుల అధ్యక్షతన వివిధ క్రీడా విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ సముద్రంలో ఎన్ని నీళ్లు ఉన్న మనిషికి మంచి విలువ మంచితనం ముఖ్యమని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. చదువు అంటే మంచి చెడులు తెలుసుకొని ముందడుగు వేయాలని తెలిపారు. మోసం, ఆవేశం కన్నా చిరునవ్వు మన ఆయుధం అని అన్నారు. ప్రాణం లేని ఫోన్ తో గడిపే కాలం నేటి సమాజం తల్లిదండ్రులతో గడపడంలేదని అన్నారు. మొబైల్ వాడకం పై మానసిక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. గెలిస్తే విజయం ఓడిపోతే అనుభవం దేనిలోనైనా క్రీడల్లోనైనా, విద్యలోనైనా అని తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి,సరోజినీ నాయుడు స్ఫూర్తి తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. రాసే అక్షరం తప్పు కావచ్చు కానీ వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా వేయాలని తెలిపారు. ఓటమి అనేది గురువు లాంటిదని అన్నారు. పోటీ తత్వం మనలో ఉంటే ప్రశ్నించే తత్వం మనలో ఉంటే బానిసత్వం అనేది మన వెంట ఉండదని అన్నారు. నిరంతరం మంచి లక్షణాలతో ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థులకు పునాదులు వేస్తున్న త్రినిటీ విద్యా సంస్థలను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల విద్యాశాఖ అధికారి ఈ గురువారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, బొబ్బిళ్ళ మురళి సుర్వి నరసింహ యానాల ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి

# దేవాలయం ఆరవ వార్షికోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని భవానినగర్‌లో ఉన్న సిద్ధిబుద్ధి వినాయక స్వామి ఆలయ ఆరవ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ గణనాథుని వేద పండితులు శ్రీ శ్రీ ఎర్రవరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తన బృందము వేదమంత్రాలతో పుష్పాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు శ్రీ లక్ష్మీ గణపతి హోమం జరిపించారు. పూజలు అనంతరం మహా అన్నసంతర్పణ మహోత్సవంగా జరిగింది. స్వామివారి అనుగ్రహంతోనే కార్యక్రమాలు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు మరియు దుర్గ భవాని కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యులు ఆలయ చైర్మన్ తుమ్మలపల్లి భాస్కర్ అజంతా దంపతులు, కమిటీ సభ్యులు హాజీ నాయక్, సీతారామారావు, నాగేశ్వరరావు, ప్రసాద్ రావు, చెంచు రామయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, వెంకట్ రెడ్డి, అప్పారావు చెరుకూరి వెంకటేశ్వరావు, జెసిపి శీను, నాగుబండి వేణు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, మహిళా భక్తులు సూర్య కళ, సీత, విశ్వ జ్యోతి, నాగజ్యోతి, సీతమ్మ, రమణ, శ్రీ కన్య, అనూష, భవాని, గాయత్రి, గీత, లక్ష్మి, ఎర్రవరం సాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్ ఐలయ్య



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన కాకల్ల ఇస్తారి కూతురు సాహితీ, పాతజాల గ్రామానికి చెందిన కందూరి కిష్టయ్య కుమారుడు రాజేష్ వివాహ వేడుక కార్యక్రమానికి ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, కళ్లెం పాండు, దొడ్డి తిరుపతి, నంగి బాబు,కర్రె రమేష్ (వేచరేణి) తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల పాదయాత్ర శివస్వాములకు మజ్జిగ పండ్లు పంపిణీ

**- దేవరకొండ నరసింహ చారి**



భువనగిరి, మేజర్‌న్యూస్ : గత 40 రోజులుగా శివదీక్ష కొనసాగించిన శివస్వాములు ఇరుముడి కట్టుకుని పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములకు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో మజ్జిగ పండ్లు పంపిణీ చేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో శివమాలలు ధరించి నిష్టతో మండల దీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలంకు పాదయాత్రతో వెళ్ళటం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మెన్ కొల్లూరి రాజు ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ, గంగరాజు సతీష్, ముదిరాజ్ పిలక సంతోష్, కిషోర్ రాళ్లబండి కృష్ణాచారి, ధీరవత్ వినోద్ ఎదగని సంతోష్, విజయ్, వర్షిత్‌లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన తగుళ్ల సత్తయ్య-వెంకటమ్మ దంపతుల కుమార్తె అనూష-శివరామకృష్ణల వివాహ మహోత్సవం ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎం.ఏ. బేగ్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్ గౌడ్, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, గుర్రంపోడు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య యాదవ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాల యాదయ్య, షేక్ సయ్యద్ మియా, రవీశ్వర్ బాబు, జాల నవీన్ పాల్గొన్నారు.



### రిజర్వేషన్ల పేరుతో

# స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం సరికాదు

### – మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: రిజర్వేషన్ల పేరుతో స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం సరికాదని సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూకలరంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాలకవర్గాలు రద్దై సంవత్సరం దాటుతున్న ఎన్నికలు జరగకపోవడం వలన గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని దీంతో గ్రామాలు సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతున్నాయి అన్నారు.రానున్న వేసవి కాలంలో ప్రజాప్రతినిధులు లేకుండా గ్రామాల్లో నీటి ఎద్దడిని ఎలా నివారిస్తారో ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో రాష్ట్రం కుంటుబడే విధంగా ఉందన్నారు. వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ సమస్యపై సుదీర్ఘ చర్చ జరిపి ఎన్నికలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై కపటప్రేమ చూపిస్తుందన్నారు.పేద మధ్య తరగతి వాళ్ల మీద అనేక రకాలైన పన్నులు వేసి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోఈ నెల18,19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన,నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, పారేపల్లి శేఖర్‌రావు,షేక్ యాకూబ్, మేకనబోయిన శేఖర్, తుమ్మల సైదయ్య,శ్రీనివాస్, జుట్టుకొండ మట్టయ్య, యల్లావుల నారాయణ, ఆకుల అరవిందు, వెంకయ్య,సైదులు పాల్గొన్నారు.

# శివాలయం పునర్ నిర్మాణానికి విరాళం అందజేసిన నాయకులు





బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలో శ్రీశ్రీ పద్మావతి అళిమేళ్‌మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రాహ్మోత్సవాల సందర్భంగా శివాలయ పునర్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి 1,50,000 రుపాయలు,రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి 1లక్ష రూపాయల విరాళం ఆలయ కమిటి సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్,ఆలయ చైర్మన్ పంజాల విజయ్‌కుమార్,కమిటీ సభ్యులు మక్తల శ్రీశైలం గౌడ్,ఆల్వా కాటం గౌడ్,పంజాల రామారావు గౌడ్,గడ్డం రవి,రాపాక జంగయ్య యాదవ్,ఎలిమినేటి శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి

# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలో ఈనెల 28 నుండి ప్రారంభం కానున్న శ్రీశ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివాలయం పునర్ ప్రతిష్టకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి రావ ల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు. సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మాజీ గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్,ఆలయ చైర్మన్ పంజాల విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు మక్తల శ్రీశైలం గౌడ్,ఆల్వా కాటం గౌడ్,పంజాల రామారావు గౌడ్, గడ్డం రవి,రాపాక జంగయ్య యాదవ్,ఎలిమినేటి శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కంచల మైసమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని నెమురగోముల గ్రామ పరిధిలో గల శ్రీ కంచల మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మండల అధ్యక్షుడు సత్తి రెడ్డి,నాయకులు మెట్టు మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, గూడూరు మైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుభాష్ రెడ్డి,కొరిమిల్ల కృష్ణా రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్,ఆముల పాండు గౌడ్,సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట

### మూడు లక్షల రూపాయలు

### *గుడి నిర్మాణానికి విరాళంగా అందజేశారు*

హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హాలియా భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కోసం సాయి బృందావన్ కాలనీ భక్తులు స్వచ్ఛందంగా ఆంజనేయ స్వామి మాలలు వేసిన వారిని పిలిచి అందుబాటులో ఉన్నవారు మూడు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఆంజనేయస్వామి భక్తులను పూలవర్షంతో ఆహ్వానిస్తున్న సాయి బృందావన కాలనీ వాసులు.



### జేఈఈ మెయిన్స్‌లో

# 92.37 మార్కులు సాధించిన గురుకుల విద్యార్థి అజయ్




నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ బీసీ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం.అజయ్ ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలలో 92.37% మార్కులను సాధించాడని గురుకుల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఏటిపి గాయత్రి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, శ్రీరాములు, కృష్ణ ,కల్పన, జ్యోతి తదితర ఉపన్యాసకులు అజయ్‌ని జేఈఈ మెయిన్స్92.37 పర్సెంట్‌తో విజయం సాధించినందుకు అభినందించారు. అనంతరం అజయ్ మాట్లాడుతూ ప్రిన్సిపల్, ఉపన్యాసకుల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గురుకుల సెక్రటరీ సైదులు సార్ ని ఆదర్శంగా తీసుకొని చదువుతున్నానని అన్నాడు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృాఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు.

సూర్య



# పెద్దగట్టు జాతరకి వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించరాదు

## అధికారులు సమన్వయం చేసుకుంటూ జాతరని విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ రాంబాబు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః పెద్దగట్టు జాతరకి వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని దురాజుపల్లిలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రము లో రెండవ అతిపెద్ద జాతర పెద్దగట్టు జాతరని, ఎక్కువ మొత్తంలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటూ భక్తులకి దైవదర్శనం అందేలా చూసి జాతర విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకి త్రాగునీరు నిరంతరం సరఫరా చేయాలని, భక్తులకి ఇబ్బంది పడకుండా దుమ్ము లేవకుండా ట్యాంకర్‌లతో నీరు చల్లాలని, పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల తర్వాత కేసారం నుండి దేవరపెట్టేను పెద్దగట్టుపైకి తీసుకొచ్చి గుడి చుట్టూ గంపల ప్రదర్శన చేయటంతో జాతర ప్రారంభం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా భక్తులు తప్పిపోతే కంట్రోల్‌రూమ్ వద్దకి వచ్చి తెలియజేస్తే మైక్ ద్వారా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జాతరలో చిన్న పిల్లలతో పని చేపించడం చట్టరిత్యా నేరం అని ఎవరైనా దుకాణాలలో చిన్నపిల్లలతో పనిచేపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాంటి వారిని గుర్తించాలని కార్మిక శాఖఅధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాదవ్, తహశీల్దార్‌లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, ఆంజనేయులు, అమీన్‌సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ చూపించిన ఘనత కేసీఆర్‌దే

– స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కులగుణన

– మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా చూపించిన ఘనత మాజీ సిఎం కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి దంపతులు తన తండ్రి అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన అంబుల్స్‌ను నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త బంటెద్దు నరసింహారెడ్డితో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రానికి కేంద్ర నిధులు రాకుండా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనకు చివరిరోజులు దగ్గర పడ్డాయన్నారు.గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేకు ఇతర రాష్ట్రాల్లో ఉండే తెలంగాణ ప్రజలు సైతం స్వచ్ఛంధంగా పాల్గొని తమ వివరాలు అందించాలని తెలిపారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమానికి 75 ప్రశ్నలతో ప్రజలను ప్రభుత్వం వేధించడంలో ప్రజ లు తమ వివరాలు అందించడానికి ఇష్టపడక పోగా సర్వేకు వచ్చిన అధికారులపై కుక్కలను వదులుతున్నారని ఆరోపించారు. భారతదేశానికి అన్నం పెట్టే రైతన్నలకు నువ్వు ఒక అన్నపూర్ణగా బిఆర్ఎస్ ప్రభు త్వం గుర్తింపు తీసుకవచ్చిందన్నారు. వ్యవసాయ, ఇతర రంగాలకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఓటర్లను తక్కువ చూపించి సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగుణన చేపట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ నెల 17న మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా రూ.5లక్షలు తన స్వంత ఖర్చులతో గ్రామప్రజలకు 24 గంటలు అందు బాటులో ఉండే విధంగా ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ కొండారెడ్డిశిరీష దంపతులను ఆదర్శంగా తీసుకుని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సేవాకార్య క్రమాలు చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. మాజీ సర్పంచ్ దంపతులను పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్య క్రమంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, సారెడ్డి భాస్కర్‌రెడ్డి,నందిరెడ్డి సైదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డిహరిలీల, పరశురాం, వీరయ్య, సుందరయ్య పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన సోమ్ రమేష్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన గొర్రెలమేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు సోమ్ రమేష్ కురుమ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.బీఆర్ఎస్ హయంలో గొల్లకురుమల అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గొల్లకురుమలను పూర్తి పట్టించుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రికి సోమ్ రమేష్ వివరించారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ నెల 17న కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమ్ రమేష్ ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్

# శిక్షణ తరగతులకు హాజరైన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను మహేశ్వరంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ తరగతుల్లో మునుగోడు నియోజకవర్గం చెందిన చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ తరగతులు ప్రతి కార్యకర్త యొక్క రాజకీయ జీవితంలో అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం రామకృష్ణ యాదవ్, నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రఘుమారెడ్డి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నర హరికృష్ణ, నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తి భవిష్యత్‌కి నాంది

## జేజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జోర్రిగల జ్ఞానేశ్వర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : క్రీడాకారులు గెలుపోవడంలో సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే భవిష్యత్తులో ఎదురయ్యే సవాలను ఎదుర్కోవచ్చని జేజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జోర్రిగల జ్ఞానేశ్వర్ తెలిపారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి జేజేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడవ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది టోర్నమెంట్ విజేతలు ప్రథమ విజేతగా భాను వారియర్స్, ద్వితీయ విజేతగా జగన్నాథ్ ట్రేడర్స్ నిలిచారు. విజేతలకు ఆదివారం జేజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జోర్రిగల జ్ఞానేశ్వర్, బొబ్బిళ్ళ మురళి, సుర్వి నరసింహా గౌడ్, ఎండి.బాబా షరీఫ్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా 40 వేల రూపాయలు నగదు అందజేశారు. ద్వితీయ బహుమతిగా 20 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అభిమానులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః మండల పరిధిలోని అమరవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1996-1997 విద్యా సంవత్సరంలో పదవ తరగ తి పూర్తి చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులు 30 సంవత్సరాలు తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ఆనాటి మధుర స్మృతులను,జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని,మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరో హించాలని విద్యార్థులను దీవించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,సైదులు,లక్ష్మీకాంత్, బ్రహ్మారెడ్డి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్‌ను కలిసిన పులిగిల్ల బాలయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదివారం హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య దళిత ఇండస్ట్రీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందోల్ బాబురావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని పులిగిల్ల బాలయ్య తెలిపారు.

# శివరాత్రి ఉత్సవాల గోడపత్రిక, కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉత్సవాల గోడపత్రిక కరపత్రాలను ఆదివారం భువనగిరి శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేయడం జరిగింది. పవిత్ర మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్ని రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆలయ దాతల సహకారంతో ఉత్సవాలను అన్ని విధాల లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి, ధర్మకర్త కాల్య స్వాతి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పిట్టల బాలరాజు, పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, నిసంగి విద్యాసాగర్, చందుపట్ల రాజేశ్వరరావు, నానమ్మ కృష్ణ, సాయి పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



మోతే, మేజర్‌న్యూస్ : పాల్వాయి వెంకన్న (లేట్) లింగమ్మ కుమారుడు పాల్వాయి నవీన్ వివాహ మహోత్సవం వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మోతే మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు. ఇట్టి కార్యక్రమంలో పాల్వాయి ఉప్పయ్య, తుమ్మ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కుక్క బిక్షం, ముంత నరేష్, పాల్వాయి శ్రీను, కుర్ర ఎల్లయ్య, రామచంద్రు మాదాసు, ఉప్పయ్య, మాజీ ఉప సర్పంచ్ ఉప్పమ్మ, ఈదప్ప, ధనమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటకు కనీస మద్దతు ధర 25 వేలు ప్రకటించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖసమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోయిందన్నారు. క్వింటాల్‌కు రూ25,000 వుండాల్సిన పరిస్థితి నుంచి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. మరొక రైతు గుండెపోటుతో మరణించారని అన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం ప్రతి ఏటా జరుగుతున్నదని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్ధతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించిన అమలుకు నోచుకోలేదన్నారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయినిమరోవైపు దిగుబడులు బాగా తగ్గాయనిఎకరాకు 30, 40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమీకీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు ఆందోళ వ్యక్తం చేశారు. రైతులకు ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారని, ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉన్నదని అన్నారు. దీంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారని,రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గుంట గానిఏసు, సిపిఎం గ్రామ పార్టీ నాయకులు ఎలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, భాగ్యమ్మ, పిచ్చయ్య, చారి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన సిహెచ్ఎల్ఎన్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో జరుగుతున్న లింగమంతుల చిన్నగట్టు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆదివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని స్నేహపూరిత వాతావరణంలో ఆడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం శుభకార్యాలు పెద్ద సంఖ్యలో జరిగాయి. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అన్ని శుభకార్యాలలోనూ పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

కోదాడ పట్టణంలో పరిధిలోని



అనంతగిరి రోడ్డులోని గుట్టపై వేంచేసి ఉన్న లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్ధరాత్రి నుండి అట్టాసంగా ప్రారంభమైంది. సోమవారం జరిగే పూజల్లో పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని యాదవ సంఘం నాయకులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

# ఆలయంలో విశేష పూజలు

## క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. గంగపురం గ్రామంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని శంకర నేత్రలయ మేసు, మాదాడి కుటుంబ సభ్యులు సంయుక్తంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఇలాంటి సేవలు మండలంతో పాటు నియోజకవర్గ స్థాయిలో అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి నీకు తగునా.. వర్గీకరణ నీకు అవసరమా . వొద్దు అంటే..

# మా జాతి బ్రోకర్ల చేత, మా పైనే దాడులు చేయిస్తున్నావు




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : వర్గీకరణను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న మాలమహానాడు ( పి వి రావు) జాతీయ మాలమహానాడు ( వి ఎల్ రాజు) సంఘాలను భేదిరిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ, తమకు, తమ కుల సంఘహాలే బెదిరిస్తూ ఫోన్ కాల్స్ చేయడం,. అమ్మ పాలు తాగి రొమ్మును గుద్దినట్టే అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ నిప్పులు చేరిగారు. రాజ్యాంగంలో ఎస్సి లకే రిజర్వేషన్ లు మాదిగ, మాల, ఇంకా లేవు అనేది సుప్రీం కోర్ట్ కు, తెలంగాణ ప్రభుత్వం కు తెలియదని అనుకోలేమని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ. ఎస్సి వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి జాతీయ వైస్ చైర్మన్. గుర్తు చేశారు. రాజంగాన్ని కాపాడాలిసిన సుప్రీం కోర్ట్ చేస్తున్న, ఇస్తున్న తీర్పులు ఏమిటో ఎస్సి, ఎస్టీ కేసుల్లో పునహ సమీ క్షించుకోవాలని, పబ్బతి గుర్తు చేసారు. మాలలు గల్లీ నుండి, ఢిల్లీ వరకూ, కాంగ్రెస్ కు మద్దత్తు గా నిలబడిన మాలలు, తెలంగాణా లో గెలిపిస్తే, నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను పూర్తిగా విచ్చిన్నం చేసిన రేవంత్ కొంతమంది దళారీ మాల సంఘాల నాయకులను ఆర్ధికంగా వాడుకుని, మంద కృష్ణ కు మద్దతు ఇచ్చి కులాన్ని 57కులాలను మోసం చేసిన, మాల జె ఏ సి లు. ఇప్పుడు ఎవరి కోసం పోరాదు రున్నాయిమాలలారా మోసపు సంఘాలను తరిమి కొట్టండి. బిక్షం ఎత్తుకున్నట్టు రేవంత్ రెడ్డి కాళ్ళపై మోకరిల్లిన మాల సంఘాలు, ఇప్పు.డు మాలల కోసం, వర్గీకరణ ను మొదటి నుండి వ్యతిరేకంగా గొంతు విప్పి పోరాటం చేస్తున్న. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరప్ కు, ప్రభుత్వం చేతిలో ఉన్న, వర్గీకరణ వ్యతిరేక, మాల సంఘాల పేరుతో దండుకుంటున్న జేఏసీ పేరు తో చాలామని అవుతున్న, డా. బి ఆర్. అంబేద్కర్ గురించి, రాజ్యాంగం కూడా తెలియసని. చదువే రాని పోరంబోకులు, ఆయనకు ఫోన్ లు చేసి తమ దారికిరావాలని, మాదిగలకు మద్దతుగా నిలవాలని బెదిరిస్తున్నారని, ఆడియో కాల్ విడు దల చేసారు. ఐనా ఎత్తిన జెండా దించేది లేదన్నా రు. రాజ్యాంగాన్ని నమ్ముతాము మేము, నిజమే అయితే మాల ల పక్షాన పోరాదండి డి. ను చూస్తూ వర్గీకరణ కు అనుకాలంగా మాట్లాడు తున్నారు. మాల మహానాడు వ్యవస్థపాక అధ్యక్షులు పి వి రావ్ వారసునుగా నేను పనిచేస్తూ జాతి కోసం నిలబడ్డాను కనుకనే నన్ను ఈ జోకుడు గ్రూప్ లు డబ్బులు కోసం కాంగ్రెస్ దగ్గరికి మళ్ళీ మళ్ళీ వెళు తున్నారు. మర్యాద గా వర్గీకరణ ను కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు అడ్డుకోకపోతే మాలద్రోహులుగా మిగిలి పోతారని శ్రీకృష్ణ హెచ్చరించారు. లేదంటే మీ పదవులకు రాజీనామా చేసి ఓపెన్ కాటగిరి సీట్లలో గెలవండి. ఎంతకాలం మీరు మీ కుటుంబ సభ్యులు మాత్రమే ఉంటారా. అప్పుడు అగ్రకులలకు మాల మాదిగలకు తేడా ఎక్కుడుందని పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు

# చక్రధర్‌గౌడ్‌ను వేధింపులకు-బెదిరింపులకు గురి చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పంజాగుట్ట పోలీసులు

## అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు పి.ఏ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తన ఫోన్‌ను ట్యాప్‌చేసి,మానసికంగా వేధించడంతోపాటు బెదిరింపులకు గురిచేసిన మాజీ మంత్రి టి.హరీష్‌రావు పి.ఏ.,నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డి.సి.పి. పి. రాధాకిషన్‌రావులపై తగిన చర్యలు తీసుకోవాలంటూ సిద్దిపేట్‌కు చెందిన సంఘ సేవకుడు,స్థిరాస్థి వ్యాపారిఅయిన చక్రధర్‌గౌడ్ లిఖిత పూర్వకంగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ఏట్టకేలకు ఈ కేసుకు తగిన ప్రాణంపోశారు. సిద్దిపేట్‌కు చెందిన భవాని కమ్యూనికేషన్స్ సిమ్ కార్డ్స్ సేల్స్ ఏగ్జిక్యూటీవ్‌గా పనిచేస్తున్న తొడుపునూరి సంతోష్‌కుమార్ (35),సిద్దిపేట్‌లోని సీతారాంనగర్‌కు చెందిన కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న బండి పరశురాములు (34),సిద్దిపేట్‌లోని రాంనగర్‌కు చెందిన తెల్‌జీర్ వంశీకృష్ణ (37),నల్గొండ జిల్లాలో ఆరోగ్యశ్రీ విభాగంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హరీష్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో పి.ఏ.గా వ్యవహరిస్తున్న టి. వంశీకృష్ణ ,తన తోటి సహచరులైన టి. సంతోష్‌కుమార్, బండి పరశురాములును తన వెంట పెట్టుకుని,చక్రధర్‌గౌడ్‌ను బెదిరిండచం,వేధింపులకు గురిచేశాడు. అంతేగాక అప్పటి టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.గా వ్యవహరించిన,మాజీ పోలీస్ అధికారి పి. రాధాకిషన్‌రావుల సహకారం తీసుకుని, చక్రధర్‌గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్‌చేసి, అతన్ని మానసికంగా వేధించడమేగాక, బెదిరింపులకు పాల్పడడంతో,గత్యంతరంలేక బాధితుడు చక్రధర్‌గౌడ్ గత ఏడాది పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వెస్ట్ జోన్ డి.సి.పి. విజయకుమార్ తెలిపారు. నిందితుల్లో ఒకరు, చక్రధర్‌గౌడ్‌ను నకిలీ సిమ్‌కార్డుతో,ఇతరులద్వారా బెదిరించడం,బ్లాక్‌మెయిలింగ్,వేధింపులకు గురిచేసినట్లు పోలీసు విచారణలో తేలిందన్నారు. నిందితులను పట్టుకోడానికోసం ప్రత్యేకంగా టీమ్‌లను రంగంలోకి దింపి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం వీరికి ఈనెల 28వ తేది వరకు రిమాండ్‌కు తరలించడంతో వీరిని జైలుకు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసులో ఏ-1గా మాజీ మంత్రి టి. హరీష్‌రావును,ఏ-2గా మాజీ టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. పి. రాధాకిషన్‌రావులను చేర్చినట్లు డి.సి.పి. తెలిపారు.

**నిందితుడు వంశీకృష్ణ అక్రమాలు లీలలు....**సిద్దిపేట్‌కు చెందిన వంశీకృష్ణ కొంతకాలం పాటు నల్గొండ జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్‌గా పనిచేశారు. అక్కడ పలు అక్రమాలకు పాల్పడిన ట్లు తేలడంతో ఉన్నతాధికారులు అతడిని విధులనుంచి తొలగించారు. అయితే వంశీ కృష్ణ 2023 జూన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు పేషీలో చేరి,ఆయనకు పి.ఏ.గా వ్యహారిస్తూ డిసెంబర్ వరకు పనిచేశాడు. అక్కడ పనిచేసే సమయంలోనే సిద్దిపేట నివాసి అయిన భవాని కమ్యూనికేషన్స్ నిర్వాహకుడు సంతోష్‌కుమార్,కారు డ్రైవర్ పరశురాములు సహాయంతో మరణించిన రైతు గుర్తింపు కార్డును ఉపయోగించి,సిమ్‌కార్డు తీసుకుని,ఆ మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి ఎన్నో అక్రమాలకు పాల్పడినట్లు, చక్రధర్‌గౌడ్‌ను స్థానికంగా ఏదగనీయకుండా అతన్ని తరచుగా వేధింపులకు,బెదిరింపులకు,బ్లాక్‌మెయిలింగ్‌లకు పాల్పడినట్లు పోలీసు విచారణ తేలింది. వాట్సాప్ నెంబర్ ఆధారంగా ధర్యాప్తు చేపట్టిన పోలీసులు వంశీకృష్ణ ముఠా సాగించిన అక్రమాలను గుర్తించి,తగిన అడ్డుకట్టవేశారు. ఈ మొబైల్ నెంబర్ద్వారానే నకిలీ బిల్లులద్వారా ఆరోగ్యశ్రీ నిధులనుకూడ వంశీ కృష్ణ పక్కదారి పట్టించి ఉండవచ్చనే అనుమానాలు తమకు కలుగుతున్నట్లు వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్ తెలిపారు. మొత్తానికి మాజీ మంత్రి హరీష్‌రావు పి.ఏ.వంశీకృష్ణ ముఠా సాగించిన ఆగడాలకు సంబంధించిన వార్త ప్రస్తుతం రాష్ట్రంలో వైరల్ అవుతుంది.

# బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడుని కలిసిన సాయికుమార్

హయత్ నగర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా నర్మదా సాయికుమార్ (చంటి) ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను కలిశారు. జాతీయ అధ్యక్షుడు సాయికుమార్కు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించిన బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జే. అంజికి ధన్యవాదాలు తెలిపారు.



## హాఫీజ్ పెట్ డివిజన్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్





హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ లో నిర్మిస్తున్న నాలా పనులను, ఈర్ల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండాలని అన్నారు. తన దృాఎష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృాఎష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కృాఎష్ణ ముదిరాజ్, బంగారు బాబు, ప్రసాద్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, కృాఎష్ణ కుమార్, మూర్తి, కన్నారావు, హరిప్రసాద్, కిషోర్, వినయ్, కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియో, రిహబ్ సెంటర్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన సహారా ఫీజియో, రీహబ్ సెంటర్ ను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆదివారం హాస్పిటల్ నిర్వాహకులు డా.ఆస.లక్ష్మి నర్సింహ్మలు (ఎంపీటీ ఆర్థోపెడిక్స్)తో కలిసి ఉచిత ఆర్థోపెడిక్ (ఎముకల కీళ్ళ) వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ భార్గవి , డాక్టర్ అబ్దుల్లా, డాక్టర్ అశ్విని, డాక్టర్ కృాఎతి, సీనియర్ సిటిజన్స్ సత్యనారాయణ, జానీ మియా, రామచంద్ర రెడ్డి, ఆదినారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన,శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,బిజేపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మెంబర్లు బేతి సుభాష్ రెడ్డి ని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు నాథం,కొమ్ము నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ముద్దుబిడ్డ చిలుకూరి శివాని

### ఉస్మానియా యూనివర్సిటీలో పుప్పొడి నేత పరాగ మంజరి అవార్డు గ్రహీత



హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సెమినార్లో పద్మశాలి ముద్దుబిడ్డ చిలుకూరి శివాని తండ్రి పాండురంగయ్య గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఒక పుప్పొడి నేత పరాగ మంజరి డిజైన్ పై గుర్తింపు పొందడంతో ప్రత్యేకంగా ఆహ్వానించి అవార్డు ను సురేష్ ఫార్మర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎక్రీసెట్ ప్రొఫెసర్ మెక్బల్ హైమద్ హెడ్ మూలాన హొజద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న చిలుకూరి శివాని మాట్లాడుతూ పరాగ అంటే పుప్పొడి- మంజరి అంటే డిజైన్. సంస్కృతం నుండి తెలుసుకున్న ఈ పదాలను మా ప్రాజెక్టుకు పెట్టారు. బీఎస్సీ అగ్రికల్చర్ చేయాలనుకున్న కుదరక బాటని సబ్జెక్టు తీసుకున్నా ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ బోటని చేస్తున్నాను. నాకు డ్రాయింగ్ కూడా తెలుసు బోటని ప్రొఫెసర్ విజయభాస్కర్ రెడ్డి సార్ నాకు ఈ డిజైనింగ్ టాపిక్ ఇచ్చారు. దానిని ఎలా మీ ముందుకు తీసుక రాగలిగాను. పరాగ రేణువులను రెండు విధాలుగా మైక్రోస్కోప్ చేశాను. లైట్ మైక్రోస్కోపీలో ఫ్లవర్ స్ట్రక్చర్, సేమ్ (స్కానింగ్ ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్)లో పుప్పొడి రేణువులను స్కాన్ చేశాను. భూమి పైన లక్షలాది మొక్కలు ఉన్నాయి వాటి పువ్వులు వేటికవి భిన్నంగా ఉంటాయి. ఇక వాటిలో పరాగ రేణువులు మరింత భిన్నంగా ఉంటాయి. మందార, వేప, తులసి, తిప్పతీగ, తుమ్మ, అర్జున,ఉల్లి పాయ, కాకర, ఆరెంజ్, జొన్న, మొక్కజొన్న, దోసపూత,ఇలా దాదాపు 70 రకాల పుప్పడి వేణువులను స్కాన్ చేసి స్కెలిటన్ నుంచి మోటిఫ్స్‌ను వెలుగులోకి తీసుకువచ్చాను. ఈ అందమైన పరాగ రేణువుల నుంచి మోటిక్స్ డిజైన్స్‌గా తీసుక రావడానికి నాలుగు నెలలు సమయం పట్టింది. ఇప్పటివరకు సాఫ్ట్ వేర్‌లోనే టెక్స్‌టైల్స్ ప్యాటర్న్‌ని తీసుకున్నాను. మాది చేనేత కుటుంబము. నేను చేసిన ఈ ప్రింట్స్ క్లాత్స్ మీదకు తీసుక వచ్చాను. ఈ ప్రింట్‌ను నేటితోనూ బిజినెస్‌గా తీసుకోవచ్చు ఎంబ్రాయిడింగ్ కూడా చేయవచ్చును నేను టీ షర్టుపై బెడ్ షీట్ పై కూడా వర్క్ చేశాము. దీనిని తెలంగాణ ప్రభుత్వం టెక్స్ టైల్స్ శాఖకు అందించి వారి సపోర్టు తీసుకుంటామని ఆశిస్తున్నాను అని చిలుకూరి శివాని నేత అన్నారు.

## సోమయ్య మృతి బాధాకరం



హుజూర్ నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రెంటాల సోమయ్య మృతి చాలా బాధాకరమని మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని గోవిందాపురంకు చెందిన రెంటాల సోమయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సోమయ్య మృతదేహాన్ని బాబురావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఇట్టిమళ్ల బెంజిమెన్,పోతుల జ్ఞానయ్య, గొట్టెముక్కల రాములు, మాజీ కౌన్సిలర్ బొలెద్దు ధనమ్మజైలు,నారాయణ,దాసరి రాములు, పాశం కోటమ్మ, నరసింహారావు,బొలెద్దు అంబేద్కర్, ఉండేటి కిషోర్,బాబు పాల్గొన్నారు.

## అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షు లుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు బొమ్మిడి అశోక్ నియామకం అయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంక టేశ్వరరావు ఆదివారం నియామక పత్రం అందజేశారు. బొమ్మిడి అశోక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులుగా నియామకం అయిన సందర్భముగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ తనవంతుగా మహాసభ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం నందు ఆదివారం సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అడహక్ కమిటీ సభ్యులు ఏ.మధు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి సాముల రాంరెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవంగా సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందచేయడం జరిగింది. అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నామా నర్సింహా రావు,వైస్ ప్రెసిడెంట్‌లుగా శెట్టి రామచంద్ర రావు, రామకోటి, కోటయ్య, లింగయ్య, ఇంద్రారెడ్డి, ట్రెజరర్‌గా ఎం.సైదులు, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాస్‌రెడ్డి,రమేష్‌బాబు,రాజు, మణికుమార్, ప్రదీప్‌కుమార్,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సమావేశంలో జిల్లాలోని 23 మండలాల అధ్యక్షులు, కార్యదర్శు లకు ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడా కారుల ను దేశంలో ఉన్నతంగా తీర్చిదిద్దు తామని,ప్రో కబడ్డీ ఆడే విధంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు వేనేపల్లి శ్రీనివాసరావు,మంగయ్య, శంభులింగం,వెంకటరెడ్డి, సీనియర్ అడ్వకేట్ బాలకృష్ణ, ఎస్ఎస్‌రావు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః యువత క్రీడల్లో రాణించాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెమలిపురి( పులిచింతల కాలనీ) గ్రామంలో నిర్వహించిన టువంటి క్రికెట్ నెమలిపురి ప్రీమియర్‌లీగ్ గెలుపొందినటువంటి క్రీడాకారులకు ట్రోఫీని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తనవంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురవయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.




## అర్హులైన రైతుల పాలిట శాపంగా మారిన

# రీసర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఎస్ఆర్)...?

- ఆర్ఎస్ఎస్ఆర్ ప్రకారం ఒక సర్వే నంబర్‌లో ఉండవలసిన దాని కన్నా ఒక గుంట ఎక్కువ ఉన్న రానీ రైతు భరోసా...?

- అసలు విషయం తెలియక గగ్గోలు పెడుతున్న రైతన్నలు - న్యాయం చేయాలంటున్న రైతన్నలు - ఆందోళనలో చిన్న సన్నకారు రైతులు

- సర్వే చేసి అర్హులైన రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని వేడుకోలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలకు పెట్టుబడి సహాయంగా ఇస్తున్న రైతు బందు స్థానంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా పథకం అర్హులైన రైతుల పాలిట శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అత్యంత ప్రతిష్టాత్మకంగా 2025 జనవరి 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించారు.దీంతో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టి నూతనంగా రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా పథకం క్రింద రైతులకు నిధులను జమ చేశారు.ఆతర్వాత నిధులను జమ చేసి విడతల వారీగా ఒక ఎకరం, 2 ఎకరాలు, 3 ఎకరాలు జమ చేస్తూ వస్తుంది.కానీ క్షేత్రస్థాయిలో ఇప్పటికీ కొంత మంది రైతులకు రైతు భరోసా నిధులు అకౌంట్ లలో జమ కాలేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిన ఒక క్రాప్‌కి సంబందించి రైతు బంధు జమ చేయకపోవడంతో రైతన్నల నుంచి తీవ్ర విమర్శలు వినిస్తున్నాయి. అలాగే బ్యాంకులలో 2 లక్షలు ఋణం తీసుకున్న రైతులకు కూడా ఋణ మాఫీ కాక బ్యాంక్ ల చుట్టూ ఇప్పటికే చెప్పులరిగేలా తిరుగుతున్నామని కొంత మంది రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.అది మరువక ముందే రైతన్నల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు అయింది.కొత్తగా ప్రభుత్వం జమ చేస్తున్న రైతు భరోసా కొంత మంది రైతుల అకౌంట్లలో నిధులు జమ కాక అయోమయంలో పడి ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డామని రైతులు వాపోతున్నారు. దీంతో రైతు భరోసా పడలేదని కొంత మంది రైతులు అధికారులను అరా తీయాగా అసలు విషయం బయటికి వచ్చింది అని చర్చించుకుంటున్నారు.కొత్తగా ప్రభుత్వం రీసర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఎస్ఆర్) తీసుకువచ్చిందని దీని ప్రకారం ఒక సర్వే నంబర్‌లో ఉండవలసిన భూమి కన్నా ఒక గుంట భూమి ఎక్కువ ఉన్న ఆ సర్వేలో ఉన్న రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ కాలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సన్న చిన్నకారు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొత్తగా ఇదేంటి అని రైతన్నలు అధికారులను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతు భరోసా నిధులు మునుగోడు మండలంలో ఇప్పటికీ వరకు 9687 మందికి మాత్రమే జమ అయినట్లు సమాచారం. ఇంకా చాలా మంది రైతులకు జమ కాలేదని చెబుతున్నారు.10 గుంటలు ఉన్న వాళ్లకు, ఒక ఎకరం లోపు, 2 ఎకరాలు లోపు, 3 ఎకరాలు లోపు భూమి ఉన్న రైతులకు ఇప్పటికీ రైతు భరోసా నిధులు జమ కాలేదని రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు.కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ దారులకు గుండెల్లో గుబులు పుట్టిస్తున్న ఆర్ఎస్ఎస్ఆర్ మాత్రం సొంత పట్టా భూమి కలిగి వ్యవసాయం చేసుకుంటున్న రైతన్నల పాలిట మాత్రం తీవ్ర నిరాశను మిగులుస్తుంది.ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రులు చొరవ తీసుకుని జిల్లా, మండల అధికారులు ఆదేశాలు జారీ చేసి రైతు భరోసా పడని రైతుల వివరాలు సేకరించి వెంటనే జమ చేయించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

సూర్య



# సగర శంఖారావానికి భారీగా తరలి వెళ్లిన నల్లగొండ జిల్లా సగరులు



చండూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సగర సంఘం, నాగర్ కర్నూలు జిల్లా సగర సంగం ఆధ్వర్యంలో జరుగుతున్న సగర శంఖారావానికి నల్లగొండ జిల్లా నుండి భారీగా సగరులు బయలు దేరారు. వారిలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్.. రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సాగర్.. రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్ సాగర్.. రాష్ట్ర యువజన సంఘం మాజీ కోశాధికారి సందుపట్ల రాము సాగర్..జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగురి కరుణాకర్ సాగర్.. చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య సాగర్.. జోగిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఉంగరాల వేమయ్య సాగర్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు రాసాల నరేందర్ సాగర్.. రాసాల ఆంజనేయులు సాగర్..లెంకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం మల్లయ్య సాగర్.. చండూరు పట్టణ అధ్యక్షుడు గంట వెంకన్న సాగర్.. నాంపల్లి అధ్యక్షులు గొల్లూరు శ్రీనివాస్ సాగర్.. కల్లెట్ల బిక్షమయ్య సాగర్.. ఉంగరాల అశోక్ సాగర్..రాసాల మహేష్ సాగర్.. నేర్లకంటి ముత్తయ్య సాగర్.. నేర్లకంటి కేశవులు సాగర్, నేర్లకంటి వెంకన్న సాగర్...కొలుగురి బిక్షమయ్య సాగర్..కల్లెట్ల శ్రీకాంత్ సాగర్..కొలుగూరి నవీన్ సాగర్, కక్కునూరు శివాజీ సాగర్.. నేర్లకంటి శ్రీను సాగర్.. కల్లెట్ల శంకరయ్య సాగర్.. నేర్లకంటి వెంకటేష్ సాగర్..గంట నవీన్ సాగర్.. నేర్లకంటి భాస్కర్ సాగర్..తదితరులు నాగర్ కర్నూల్‌కు బయలుదేరి వెళ్లారు.

# ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుంది. శరీర ధారుఢ్యం, క్రమశిక్షణతో పాటు, ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో జరిగిన స్టాండర్డ్ సిటోరియా కరాటే క్లబ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ ఆల్ స్టల్స్ కరాటే పోటీలను వారు ప్రారంభించారు. సర్టిఫికేట్స్ కరాటే పోటీలలో విజేతలకు ముఖ్య అతిథులు మోడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ శిస్థీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతమ్ శెట్టి వెంకటేశ్వర్ల, బర్రె జహంగీర్, కరాటే మాస్టర్ బాలరాజుతో పాటు సీనియర్ కరాటే మాస్టర్స్ వెంకట్, ఎర్ర జాన్సన్, ముత్యాలు, పవన్, గీత, యాదగిరి, అంజనేయులు, జంగయ్య, శ్రీను, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దురాజ్‌పల్లి జాతర సందర్భంగా కోదాడలో ట్రాఫిక్ మళ్లింపు

కోదాడ, మేజర్‌న్యూస్ : దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న వాహనాలను జాతీయ రహదారిపై బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద నుంచి ట్రాఫిక్ మళ్లించారు. హైదరాబాద్‌కి వెళ్లే వాహనాలను  హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండల మీదుగా హైదరాబాదు చేరుకోవాల్సిందిగా వాహనదారులకు పలువురు పోలీసులు సూచించారు. జాతర దృష్ట్యా వాహనదారులు సహకరించాల్సిందిగా కోరారు.

# స్వర్ణగిరిలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# అపర భగీరధులు ఉత్తమ్ పద్మావతీ రెడ్డికి కృతజ్ఞతలు



మోతే, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని పాలేరు వాగుకి అనుకోని ఉన్న గ్రామాలకు రైతుల పంటలకు నీళ్లు సరిపడ లేక పంట పొలాలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న సందర్భంలో రైతులు అందరు కలిసి విన్నపించుకోగ మన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ద్రుష్టికి తీసుకపోగా వారు వెంటనే స్పందించి వారు సంబందిత అధికారులతో మాట్లాడి మోతె మండలంలోని వివిధ గ్రామాలకు నీటి సదుపాయం కలిపించి పంట పొలాలను కాపాడిన అపర భగీరదులు ఉత్తమ్ పద్మావతి చిత్రపటానికి కూడలి గ్రామ ప్రజలు, రైతులు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి వారికీ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మరో రెండు, మూడు రోజుల్లో 36L-22L కూడా కాలువల ద్వార  మండలంలోని మిగతా గ్రామాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఎకరాకు నీటి సదుపాయం కలుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా వీర, సోషల్ మీడియా మోతె మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, మాజీ సర్పంచ్ ఇసరం ఇందిరా, మాజీ ఎంపీటీసీ పొట్ట, మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీరామచారి, ప్రభాకర్ రావు, కిషన్, మల్సూర్, రవి, మధు, సామ నాయక్, యల్లయ్య, గుర్వయ్య, రామచంద్రు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పశువుల సంతలో సౌకర్యాల కల్పనకు కృషి

## మార్కెట్ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ

## పశువులని తీసుకొని వస్తున్న వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారంటు రైతుల ఫిర్యాదు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు కావలసిన  సౌకర్యాలకు కృషి చేస్తున్నట్లు కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను పరిశించి రైతులతో మాట్లాడారు. వ్యాపారస్తులు, రైతులు శనివారం, ఆదివారాలలో పశువుల సంతలో జరిగే పశువుల క్రయవిక్రయాలు నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చన్నారు. మార్కెట్ యార్డ్‌లో తాగునీరుతో పాటు పశువులకు వ్యాపారస్తులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సమస్యలను వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు వ్యాపారులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. రైతులు సంతకు వచ్చి పశువులను కొనుక్కొని వెళ్లే సమయంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు, గేటు వద్ద పోలీస్ డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు చైర్‌పర్సన్‌కు విన్నవించుకున్నారు. అంతేకాకుండా ఆంధ్ర ఇతర గ్రామాల నుండి పశువులను వాహనాలలో సంతకు తీసుకొచ్చే సమయంలో పోలీసులు ఆపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు చైర్‌పర్సన్ వద్ద వాపోయారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ పోలంపల్లి వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.